RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 349 సోమవారం 21 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## మా రాష్ట్రం
# అందరినీ ఆహ్వానిస్తోంది

- జాతీయ భాషపై చర్చ వేళ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్
- భాష, కులం, మతం సంబంధం లేకుండా ఎవరైనా రావొచ్చు అనే సంకేతాలను తెలంగాణ ప్రభుత్వం ఇస్తోంది
- మహారాష్ట్రాలో మరాఠీ, కర్ణాటకలో కన్నడ, తమిళనాడులో తమిళం నేర్చుకోవాలని ఆయా ప్రాంతాల్లో ఇతర భాషలు మాట్లాడే వారిపై ఆందోళనకు దిగుతున్నారు
- తాజాగా తెలంగాణ రైజింగ్-2047 పేరుతో వివిధ భాషల లిపితో కూడిన తెలంగాణ మ్యాప్ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది
- తెలుగు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తమిళం, కన్నడ, ఫ్రెంచ్, స్పానిష్, జపనీస్ వంటి వివిధ దేశాలలోని భాషలతో 'స్వాగతం' అని రాసి ఉంది







దేశవ్యాప్తంగా జాతీయ భాషపై తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. మహారాష్ట్రాలో మరాఠీ, కర్ణాటకలో కన్నడ, తమిళనాడులో తమిళం నేర్చుకోవాలని ఆయా ప్రాంతాల్లో ఇతర భాషలు మాట్లాడే వారిపై ఆందోళనకు దిగుతున్న విషయం తెలిసిందే. భాషల మధ్య చర్చలు జరుగుతుండగా తెలంగాణకు భాష, కులం, మతం సంబంధం లేకుండా ఎవరైనా రావొచ్చు అనే సంకేతాలను తెలంగాణ ప్రభుత్వం ఇస్తోంది. తాజాగా తెలంగాణ రైజింగ్-2047 పేరుతో వివిధ భాషల లిపితో కూడిన తెలంగాణ మ్యాప్ ఫోటో

- మిగతా 2 లో

# రాహుల్ సిప్లిగంజ్ కు సీఎం రేవంత్ రూ. కోటి బహుమతి

2 లో

- రాహుల్ సిప్లిగంజ్‌కు బోనాల గిఫ్ట్
- గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా
- బోనాల సందర్భంగా రూ.కోటి పురస్కారం ప్రకటించిన ప్రభుత్వం
- ఎన్నికలకు ముందు సిప్లిగంజ్‌కు రూ.10 లక్షలు ఆర్థికసాయం ప్రకటించిన రేవంత్ రెడ్డి
- గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ సిప్లిగంజ్‌కు సాయం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు



## భారత్ మరో కీలక ఘనత
# మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్

- భారతీయ పరిశోధన సంస్థల కీలక ముందడుగు
- 'అడ్‌ఫాల్సివాక్స్' పేరిట స్వదేశీ మలేరియా వ్యాక్సిన్ అభివృద్ధి
- సంప్రదాయ వ్యాక్సిన్ లతో పోల్చితే విస్తృత రక్షణ
- 'మేక్ ఇన్ ఇండియా' ఉద్దేశాన్ని నెరవేర్చే ఈ స్వదేశీ వ్యాక్సిన్, మలేరియా నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు




2 లో

# వాడీవేడీగా అఖిలపక్ష సమావేశం

- పహల్గాం దాడి, ట్రంప్ కామెంట్స్, బిహార్ ఎస్ఐఆర్‌పై చర్చించాలని విపక్షాలు డిమాండ్
- జూన్ 21నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
- అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- పహల్గాం దాడి, ట్రంప్ కామెంట్స్ పై మోదీ స్పందించాలని విపక్షాలు డిమాండ్
- ఒడిశాలో శాంతిభద్రతలను కాపాడడంలో బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీజేడీ ఎంపీ సస్మిత్ పాత్రా వ్యాఖ్యానించారు
- భారత విదేశాంగ విధానం విఫలమైందన్నారు ఎస్పీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో ప్రతిపక్షాలు బిహార్‌లో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక పునర్విశ్లేషణ ప్రక్రియ (ఎస్ఐఆర్), పహల్గాం ఉగ్రదాడి, భారత్- పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సహా పలు అంశాలను లేవనెత్తాయి. కేంద్ర మంత్రి, రాజ్యసభ నాయకుడు జేపీ నడ్డా అధ్యక్షతన జరిగిన ఈ అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, ఆప్, సహా పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ క్రమంలో సభ సజావుగా సాగడానికి సహకరించాలని విపక్ష పార్టీలను కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

'ఆ అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తాం'

బిహార్‌లో ఓటరు జాబితాల సవరణ (ఎస్ఐఆర్) తాలుక పోల్ స్కామ్, భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్

- మిగతా 2 లో

## ఎంపీ మిథున్‌రెడ్డికి
# ఆగస్టు 1 వరకు రిమాండ్

- మద్యం కుంభకోణం కేసులో ఏ4గా వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి
- ఇప్పటివరకు అరెస్టైన నిందితులను తిరిగి ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనున్న సిట్
- ఏపీ మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది
- మిథున్‌రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు అధికారులు తరలింపు
- సిట్ తరపున న్యాయవాది కోటేశ్వరరావు వాదనలు వినిపించగా, మిథున్‌రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు
- మద్యం కేసు మనీ ట్రైల్‌లో మిథున్‌రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు నివేదించారు



ఏపీ మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు మిథున్‌రెడ్డికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మిథున్‌రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు అధికారులు తరలించనున్నారు. ఇప్పటివరకు అరెస్టైన నిందితులను సిట్ ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనుంది. మద్యం కేసులో ఇరువైపు వాదనలు విన్న అనంతరం ఈ మేరకు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. సిట్ తరపున న్యాయవాది కోటేశ్వరరావు వాదనలు వినిపించగా, మిథున్‌రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు.

**29 కారణాలను నివేదించిన సిట్** : తొలుత వైద్యపరీక్షల అనంతరం విజయవాడ ఏసీబీ కోర్టు జడ్జి ముందుకు వైఎస్సార్సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ప్రవేశపెట్టారు. మద్యం కేసులో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు జడ్జి ముందు హాజరుపర్చారు. మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ అధికారులు కోర్టుకు నివేదించారు. సెక్షన్ 409, 420, 120 (బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్

- మిగతా 2 లో

## రండి.. ఆంధ్రప్రదేశ్‌ను
# నిర్మించుకుందాం

- మంత్రి లోకేశ్ పిలుపు
- ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది
- తాజాగా మహేంద్రా గ్రూప్ సంస్థ.. ఒక ప్రకటనను తెలుగులో రూపొందించింది
- యాడ్‌ను ఆ సంస్థ చైర్మన్ ఆనంద్ మహింద్రా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు
- ఏ భాషలో అయినా మాట్లాడండి.. ఏ దుస్తులైనా ధరించండి.. ఏ ఆహారమైన తీసుకోండి.. ఒకరి సంస్కృతిని ఒకరు గౌరవించుకుందామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు






తాజాగా మహేంద్రా గ్రూప్ సంస్థ.. ఒక ప్రకటనను తెలుగులో రూపొందించింది. ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి. మీ విధిని వశం చేసుకోండంటూ ఒక యాడ్‌ను తయారు చేసింది. ఈ యాడ్‌ను ఆ సంస్థ చైర్మన్ ఆనంద్ మహింద్రా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు.ఏ భాషలో అయినా మాట్లాడండి.. ఏ దుస్తులైనా ధరించండి.. ఏ ఆహారమైన తీసుకోండి.. ఒకరి సంస్కృతిని ఒకరు గౌరవించుకుందామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రండి ఆంధ్రప్రదేశ్ నిర్మించుకుందామని ఆయన పిలుపు నిచ్చారు. తన ఎక్స్ ఖాతా వేదికగా మంత్రి నారా లోకేశ్ ఆదివారం స్పందించారు.తాజాగా మహేంద్రా గ్రూప్ సంస్థ.. ఒక ప్రకటనను తెలుగులో రూపొందించింది. ఒక్క

- మిగతా 2 లో

# రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు

- రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు
- భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు
- కమ్చట్కా ద్వీపకల్పానికి సునామీ హెచ్చరికలు జారీ
- ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారుల సూచన
- పెట్రోపవ్‌లావ్‌స్కీ-కామ్చట్కా నగరానికి 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు






రష్యాలో భారీ భూకంపం సంభవించింది. రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెట్రోపవ్‌లావ్‌స్కీ-కామ్చట్కా నగరానికి 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకుముందు దాదాపు గంట వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది.వీటిలో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది.దాదాపు గంట వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది దీంతో కమ్చట్కా ద్వీపకల్పానికి పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, ఆస్తినష్టం, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎలాంటి సమా చారం అందలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 21 - 07 - 2025

# సంపాదకీయం

## బాలాజీ పీష్వా శివాజీ స్వరాజ్య స్వప్నసాధకుడు





కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల 4వ తేదీన పూనేలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ ప్రాంగణంలో బాజీరావు పీష్వా విగ్రహాన్ని ఆవిష్కరించి, బాజీరావు యుద్ధ కౌశలాన్ని ఘనంగా కీర్తించారు. ఛత్రపతి శివాజీ స్వరాజ్యకాంక్షను పీష్వాలు వందేళ్ళపాటు కొనసాగించకుంటే, భారతదేశ మౌలిక నిర్మాణం అంతరించిపోయి ఉండేదన్నారు అమిత్‌షా.'ఛత్రపతి శివాజీ, శంభాజీల మరణం తర్వాత ఏమి జరిగింది?" శంభాజీ మరణానంతరం మరాఠా సామ్రాజ్యానికి ఆయన భార్య ఏసుబాయి తన ఏడేళ్ల కుమారుడిని కాకుండా, తన మరిది, శంభాజీ తమ్ముడైన రాజారామ్‌ను సింహాసనాధిష్ఠుణ్ణి చేసింది. శంభాజీని గెలిచాను కదా, ఇక మరాఠా సామ్రాజ్యం తన వశమైనట్లేనని ఔరంగజేబు కన్న కల మళ్ళీ వక్రీకరించి, ఆయన ఢిల్లీకి వెళ్లకుండా దక్షిణ భారతంలోనే మళ్లీ యుద్ధంలో కూరుకుపోయాడు. మరాఠాలు వారికే ప్రత్యేకమైన గెరిల్లా యుద్ధ తంత్రంతో ఆ పశ్చిమ కనుమల్లో ఔరంగజేబు సైన్యాల్ని చికాకుపరిచి ఓడించారు. ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఛత్రపతి రాజారామ్ ఉంటున్న జింజికోటను ముట్టడించిన మొగల్ సైన్యానికి రాజారామ్ చిక్కలేదు. పైగా, 1698లో సతారను కూటమి కేంద్ర స్థానంగా చేసుకుని మొగలులపై యుద్ధం సాగించాడు. ఆయన చేసిన యుద్ధాల్లో ఎంతో సహకరించి కీలకమైన గెలుపులకు కారణమైన సేనాపతి శాంతాజీ గోర్పడే, ధనాజీ జాదవ్‌ల ప్రతాపాన్ని ఇక్కడ చెప్పుకోవాల్సిందే. శాంతాజీ పేరు చెబితే మొగల్ సైన్యం ఎలా హడలిపోయేదో మొగల్‌ల సమకాలికుడైన పర్షియన్ చరిత్రకారుడు 'ఖాఫీఖాన్' ఏమి చెప్పాడో చూడండి. "మరాఠాల సైన్యాధిపతి శాంతాజీని ఎదుర్కొనే ప్రతివాడూ చావనైనా చచ్చేవాడు, లేక బందీగానైనా చిక్కేవాడు, మొగల్ చక్రవర్తి కొలువులో ఏ సర్దార్‌కూ అతనిని నిరోధించేందుకు ధైర్యం చాలేది కాదు." 1699 డిసెంబర్ 22న రాజారామ్ రాసిన ఈ లేఖను చూస్తే మొగలులపై ఆయన సాధించిన కీలక విజయం మనకు అర్థమవుతుంది. "మేము ఔరంగాజేబు సైనిక శిబిరంపై దాడి చేసి ఆయన కుమార్తెనే బందీగా చేసుకున్నాం.. త్వరలోనే ఔరంగాజేబును పూర్తిగా ఓడిస్తాం." 1700 మార్చి 2న పిన్న వయసులోనే రాజారామ్ జబ్బుపడి, ఆకస్మికంగా మరణించాడు.అనంతరం రాజారామ్ భార్య తారాబాయి తన సైనిక వ్యూహాలతో మొగల్‌లపై పోరాటాన్ని ఒక ప్రజాయుద్ధంగా మార్చివేసింది! దీంతో మరాఠాలకు ఇక వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. మరాఠాల విజయ పరంపరతో మొగలుల సైన్యం నానాటికీ క్షీణించింది. మరాఠాలపై విజయం ఎండమావిగా మారడంతో ఔరంగజేబు మనోవేదనతో కృంగి కృశించి తన 88వ యేట అహ్మద్‌నగర్‌లో చనిపోయాడు. మొగల్ పాలకులు అక్బర్ నుంచి ఔరంగజేబు వరకు దశాబ్దాల పాటు రాజ్యం పాలించగా, ఔరంగజేబు మరణానంతరం గద్దె నెక్కిన మొగల్ బాదుషాలు పట్టుమని ఐదేళ్లు కూడా కొనసాగలేదు. ఒక్కో సంవత్సరంలో అయితే ఇద్దరు గద్దెనెక్కిన సందర్భాలు కూడా ఉన్నాయి. తండ్రి ఎప్పుడు కాలం చేస్తాడా, తను ఎప్పుడు గద్దెనెక్కాలా! అని ఎదురు చూసిన ఔరంగజేబు కుమారుడు 'మువాజం', తండ్రి మరణానంతరం గద్దెనెక్కాడు. అటు తర్వాత ఐదు సంవత్సరాలకే 1712లో చనిపోయాడు. 'మువాజం' మరణానంతరం ఢిల్లీ సింహాసనం సార్వభౌమత్వాన్ని కోల్పోయి దర్బార్‌లో ఉన్న సర్దార్ల చేతిలోకి వెళ్లిపోయింది! అటు తర్వాత వరుసగా ఆ గద్దెనెక్కిన మొగల్ బాదుషాలు కాస్తా, సర్దార్ల చేతిలో కీలుబొమ్మగా మారిపోయారు. మొగలుల మంత్రి జుల్ఫికర్ అలీ ఖాన్, మువాజంకు పుట్టిన ముగ్గురు కుమారుల్లో పెద్దవాడైన జహందర్ షాను చేరదీసి, మిగతా వాళ్ళని చంపివేశాడు. తరువాత అతడిని ఢిల్లీ సింహాసనం మీద ఒక సంవత్సరం మాత్రమే కూర్చోబెట్టాడు.ఇక ఇక్కడ మరాఠాల విషయానికొస్తే ఛత్రపతి శివాజీ మనవడైన 'సాహూ', మరాఠా సామ్రాజ్యానికి ఛత్రపతిగా 1708 జనవరిలో సింహాసనమెక్కాడు. ఉమ్మడి శత్రువైన మొగల్ సామ్రాజ్యం ఛిన్నాభిన్నమై నానాటికీ కుంచించుకుపోయాక.. మరాఠా యోధులలో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారయ్యారు. వాళ్ళలో వాళ్లే తగవులు పడి చెట్టుకొకరు, పుట్టకొకరు అయ్యారు. ఈ సందర్భంలోనే జాతీయ స్వరాజ్య యవనికపై ముందుకు వచ్చాడు బాలాజీ పీష్వా. పీష్వా అంటే ఛత్రపతి యొక్క ప్రధానమంత్రి. ఈయన కింద పనిచేసే అష్ట ప్రధానులనే మంత్రులు ఉంటారు. ఈ బాలాజీ పీష్వానే మరాఠా సామ్రాజ్యంలో అత్యంత బలవంతుడైన 'కన్హోజీ ఆంగ్రే'ను ఛత్రపతికి ఎదురు తిరిగిన సందర్భంలో ఒప్పించి, జాతీయవాద స్వరాజ్య పోరాటంలో ఆయనను భాగం చేశాడు. అసంతృప్తితో ఉన్న మిగతా మరాఠా సర్దార్లను అందరినీ కలిపి శత్రువుకు వ్యతిరేకంగా పరస్పర సహకార పద్ధతిలో మరాఠా మహా మండల్ స్థాపించాడు. దాంతో మొగలులు ఆశించినట్టుగా మరాఠాలు విడి పోకుండా మహా మండల్ పేరుతో వాళ్లంతా ఐక్యమయ్యారు. "మహా మండల్ తర్వాత నూరేళ్లపాటు దేశం మొత్తాన్ని మరాఠాలు నియంత్రించారు. అటు గుజరాత్ నుంచి ఇటు దక్షిణాన కర్ణాటక వరకు వాళ్లదే సామ్రాజ్యం. చివరికి ఢిల్లీ దర్బార్‌ను కూడా వారే నియంత్రించారు. వారి ప్రయోజనాలకు తగ్గట్టుగానే ఢిల్లీ దర్బారులో ఉన్న పాదుషాలను తమ చేతిలో కీలుబొమ్మలుగా చేసుకొని ఆడించారు. బేసన్ నుంచి పోర్చుగీసు వారిని ఓడించి తరిమేశారు. ఇంగ్లీష్ వారితో సమాన స్థాయిలో రెండు యుద్ధాలు చేశారు. పానిపట్ యుద్ధంలో ఘోర పరాజయాన్ని కూడా తట్టుకొని ఢిల్లీలోనూ, ఉత్తర భారతంలోనూ తమ స్వరాజ్యాన్ని స్థాపించగలిగారు.మరాఠా గొప్ప యోధులందరినీ ఛత్రపతి సాహు పక్షాన కూడగట్టి, ధమాజీ, ధోరాట్ లాంటి బందిపోట్ల ముఠాలను బల ప్రయోగంతో అణిచివేసి, రాజ్యంలో శాంతి స్థిరత్వాలను మెరుగుపరిచాక బాలాజీ పీష్వా మొగలులపై దృష్టి పెట్టాడు. మొగల్ రాజ్యంలో భాగాలైన ఔరంగాబాద్, బేరార్, ఖాన్దేశ్, బీదర్, గోల్కొండ, బీజాపూర్ రాజ్యాలలో వసూలయ్యే 'చౌథ్' పన్నులను తమకే చెల్లించాలని అప్పటి ఢిల్లీ గద్దెపై ఉన్న మొగల్ కీలుబొమ్మ బాదుషా 'ఫారుక్ షియార్'ని కోరాడు. 1713లో జహందర్ షా మరణానంతరం ఆయన వారసుడిగా ఈ ఫారూక్ షియార్‌ను సయ్యద్ సోదరులని పిలవబడే మొఘల్ సర్దార్లు ఢిల్లీ గద్దె నెక్కించారు. అప్పటికే మొగల్ సామ్రాజ్యం కేవలం ఢిల్లీ నగరానికి మాత్రమే పరితమైంది. బాలాజీ పీష్వా పెట్టిన ప్రతిపాదనను ఈ ఫారూఖ్ షియార్ ఒప్పుకోక, మరాఠాలతో యుద్ధానికి సిద్ధపడ్డాడు. 50వేల సైన్యంతో ఢిల్లీని ముట్టడించిన బాలాజీ పీష్వా, ఫారుక్ షియార్‌ని ఓడించాడు.. గద్దెనెక్కించిన సయ్యద్ సోదరులే షియార్‌ను ఖైదులో చంపివేశారు. మరో కీలుబొమ్మ ప్రభువైన మహమ్మద్ షాను ఢిల్లీ గద్దెపై మొగల్ ప్రభువుగా కూర్చోబెట్టారు.ఈ మహమ్మద్ షానే దక్షిణ భారతదేశంలో వసూలయ్యే పన్నును మరాఠాలకే సమర్పిస్తానని ఒప్పందానికి వచ్చాడు. అంటే ఈ ఒప్పందంతో మొగలులు మారాఠాలకు సామంతులుగా మారారని అర్థం! శివాజీ కలలు కన్న నిజమైన స్వరాజ్యాన్ని బాలాజీ పీష్వా ఇలా సాకారం చేశాడు. దీని తర్వాతనే మరాఠాలైన పీష్వాలు ఛత్రపతుల స్థానంలో స్వరాజ్య స్థాపకులుగా మారారు. తర్వాత బాలాజీ పీష్వా కుమారుడైన బాజీరావు, ఛత్రపతి "సాహు" కొలువులో పీష్వాగా నియమించబడ్డాడు. రాజసభ మందిరంలో పైకప్పును దాదాపుగా తాకే నిలువెత్తు విగ్రహం, స్పష్టంగా ఖంగున మోగే గొంతు, ధైర్యం, పౌరుషం ఉట్టిపడే ముఖ కవళికలు, దర్పంతో ఆకట్టుకునే నల్లటి కళ్ళు, అన్నిటికీ మించి అనర్గళ వాగ్ధాటి... 'నేను మరాఠా పతాకాన్ని సింధూ నది తీరాన ప్రతిష్ఠిస్తాను' అని ఛత్రపతి సాహు వైపు చూస్తూ గంభీరంగా పలికాడు. బాజీరావు మొగలుల దక్కన్ సుబేదారైన నిజామును పాల్‌కేడ్‌లోను ఆ తర్వాత భోపాల్‌లోను చిత్తుగా ఓడించాడు. సిద్దిలు, పోర్చుగీసు వారు ఆక్రమించిన మరాఠా ప్రాంతాలను కూడా విముక్తం చేశాడు. రాజపుత్రుల సహాయంతో ఉత్తర భారతదేశాన్ని పూర్తిగా జయించి, మొగలుల మహా సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించి వేశాడు. ఇదీ, సంక్షిప్తంగా గ్రేట్ మరాఠాల చరిత్ర... అంటే.. మన చరిత్ర!

# ఎంపీ మిథున్‌రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్

మొదటిపేజీ తరువాయి –
అఫ్ కరెప్షన్ యాక్ట్ కింద 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మిథున్‌రెడ్డికి రిమాండ్ విధించాలని సిట్ తరపు న్యాయవాదులు కోరారు. మద్యం కేసు మనీ ట్రైల్‌లో మిథున్‌రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు నివేదించారు.ఏ2 వాసు దేవరెడ్డి, ఏ3 సత్యప్రసాద్ : అదే విధంగా ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై గ్రౌండ్ ఆఫ్ అరెస్ట్‌లో సిట్ కీలక అంశాలు పేర్కొంది. మద్యం కేసులో మిథున్‌రెడ్డి నేరం చేసినట్టు ప్రాథమికంగా గుర్తించామని, మద్యం కేసు మొదలు నుంచి అమలు వరకు మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారు అని తెలిపింది. సత్యప్రసాద్‌కు నాన్ కేడర్ ఐఏఎస్‌గా పదోన్నతి ఇస్తామని కుట్ర అమలు చేయించారని, మద్యం కేసులో ప్రభుత్వ ఉద్యోగి సత్యప్రసాద్ ఏ3గా ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చినట్లు సిట్ వెల్లడించింది.మద్యం స్కామ్ అమలు కోసమే సత్యప్రసాద్‌ను ప్రత్యేక అధికారిగా నియమించారన్న సిట్, ఏ2 వాసు దేవరెడ్డి, ఏ3 సత్యప్రసాద్‌లను మిథున్‌రెడ్డి నేరుగా ప్రభావితం చేసినట్లు సిట్ పేర్కొంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో కీలక బాధ్యతల్లో ఇద్దరు అధికారులూ ఉన్నారని, రాష్ట్ర ఆదాయానికి భారీ నష్టం చేకూరేలా మిథున్‌రెడ్డి సూచనలు చేశారని కోర్టు దృష్టికి సిట్ తీసుకొచ్చింది.మిథున్‌రెడ్డి తరపు లాయర్ల వాదనలు : మిథున్‌రెడ్డి మూడుసార్లు ఎంపీగా, ప్యానెల్ స్పీకర్‌గానూ పనిచేశారని ఆయన తరపు లాయర్లు వాదించారు. మిథున్‌రెడ్డి అరెస్టు విషయంలో స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదన్నారు. మిథున్‌రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక్ కోరారు. అయితే గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని సిట్ న్యాయవాదులు కోరారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున సబ్ జైలులో రిమాండ్ ఇవ్వాలంటూ సిట్ లాయర్లు కోర్టుకు తెలిపారు.అంతకుముందు వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్?రెడ్డికి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, షుగర్, ఈసీజీ వంటి సాధారణ వైద్యపరీక్షలను చేపట్టారు. సుమారు అరగంటపాటు వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం రిపోర్టులు వచ్చిన తర్వాత మిథున్ రెడ్డిని కోర్టుకు తరలించారు. మిథున్ రెడ్డిని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చే క్రమంలో పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. క్యాజువాల్టీ వార్డులోకి ఎవరినీ అనుమతించకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. వైద్యపరీక్షలు అనంతరం ఎంపీ మిథున్ రెడ్డిని న్యాయస్థానానికి తరలించారు.మద్యం ముడుపుల కేసులో ఏ4గా మిథున్ రెడ్డి అరెస్టు కాగా, ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారిలో 12వ నిందితుడు. మద్యం పాలసీ రూపకల్పన, మద్యం ముడుపుల నెట్‌వర్క్‌ను అమలు చేయడంలో మిథున్ రెడ్డిది కీలకపాత్ర అని సిట్ భావిస్తోంది. పేరున్న కంపెనీల బ్రాండ్లను తరిమేసి సొంత డిస్టిలరీలతో నాసిరకం బ్రాండ్ల తయారీ ద్వారా మిథున్ రెడ్డి లబ్ధి పొందారనేది మరో ఆరోపణ. మొత్తం మీద ఈ కేసులో ఎంపీ స్థాయి వ్యక్తికి కోర్టు రిమాండ్ విధించడంతో, మద్యం ముడుపుల కేసు దర్యాప్తు మరింత ఊపందుకునే అవకాశం ఉంది.ఈ కేసులో అరెస్టైన తొలి ప్రజాప్రతినిధి : మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో ఒకరు, ఈ కేసులో కీలక నిందితుడైన పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 8 వరకు గంటల వరకూ సుదీర్ఘంగా ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు, విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించకపోవటంతో నిర్బంధంలోకి తీసుకున్నారు. ఈ మేరకు మిథున్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ఈ కేసులో అరెస్టైన తొలి ప్రజాప్రతినిధి ఆయనే.జగన్ సర్కార్ హయాంలో నూతన మద్యం విధానం ముసుగులో దోపిడీకి కుట్ర, అమలుకు ఏర్పాట్లు, వైఎస్సార్సీపీ ముఠా సభ్యులకు దిశానిర్దేశం చేయటంలో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిదే 'మాస్టర్ మైండ్' అని సిట్ దర్యాప్తులో గుర్తించింది. డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి ముడుపుల వసూళ్ల కోసం రాజ్ కెసిరెడ్డితో కలిసి హవాలా నెట్‌వర్క్ రూపొందించటంతో పాటు వసూలు చేసిన మొత్తాల్ని 'బిగ్‌బాస్'కు చేర్చటంలో మిథున్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తేల్చింది.పలు డిస్టిలరీలను గుప్పిట్లో పెట్టుకుని సొంత బ్రాండ్ల మద్యం తయారు చేయించి లబ్ధి పొందటమే కాకుండా, ముడుపుల డబ్బులను ప్రతి నెలా రూ.5 కోట్ల చొప్పున వాటాగా పొందారని దర్యాప్తులో వెల్లడైంది. వీటన్నింటికీ కీలక ఆధారాలు లభ్యమవటంతో మిథున్?రెడ్డిని అరెస్టు చేశారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్?ను సుప్రీంకోర్టు, హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. తాజాగా మిథున్?రెడ్డిని నేడు కోర్టులో హాజరుపరిచగా, కోర్టు రిమాండ్ విధించింది.

# రండి.. ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకుందాం

మొదటిపేజీ తరువాయి – నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి. మీ విధిని వశం చేసుకోండంటూ ఒక యాడ్‌ను తయారు చేసింది. ఈ యాడ్‌ను ఆ సంస్థ చైర్మన్ ఆనంద్ మహీంద్రా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మంత్రి నారా లోకేష్.. ఈ యాడ్‌పై స్పందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్దిష్టమైన విధానాలతో వ్యాపార వాతావరణం అనుకూలంగా ఉందని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రంలో తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని మహేంద్ర గ్రూప్ సంస్థను ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారు.తమ రాష్ట్రంలో.. మీరు పెట్టుబడులు పెట్టాలను కోవడాన్ని తాము చాలా విలువైన అంశంగా పరిగణిస్తున్నామన్నారు. అదీకాక మీ సంస్థ ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ, ఏరో స్పేస్ తయారీ రంగాన్ని విస్తరించాలనుకుంటున్నట్లు తాను తెలుసుకున్నాని ఈ సందర్భంగా నారా లోకేష్ వివరించారు. ఇక మీ యాడ్ సైతం తన మనస్సును కట్టిపడేసిందన్నారు. రాష్ట్రంలో మీ వాహనాలకు పెద్ద మార్కెట్ ఉందన్నారు. సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో మీ తయారీ సంస్థ ఏర్పాటును తాము పరిగణలోకి తీసుకుంటామన్నారు. మీ బృందానికి ఆతిథ్యం ఇవ్వాలనుకుంటున్నాను.. అలాగే ఇక్కడ అందుబాటులో ఉన్న సమృద్ధి అవకాశాలను ప్రదర్శించాలను కుంటున్నానని ఆనంద్ మహేంద్రకు నారా లోకేష్ తెలిపారు. బెంగళూరు ఎయిర్ పోర్ట్ వద్ద ఏర్పో స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను కర్ణాటక ప్రభుత్వం విరమించుకుందంటూ ఈ వారం ప్రారంభంలో వార్తలు వెల్లువెత్తాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చేందుకు ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారు. అందులో భాగంగా మంత్రి నారా లోకేష్ స్పందించారు.బెంగళూరులో ఏరో స్పేస్‌లో పెట్టాలనుకున్న పెట్టుబడుదారులకు ఆయన కీలక సూచన చేశారు. మీ కోసం నా వద్ద మంచి ఆలోచన ఉందన్నారు. మీరు ఆంధ్రప్రదేశ్ వైపు ఎందుకు దృష్టి కేంద్రీకరించకూడదని ప్రశ్నించారు. అత్యుత్తమ ప్రోత్సాహ కాలతోపాటు వేలాది ఎకరాల భూమిని మీ కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు త్వరలో మిమ్మల్ని కలిసి మాట్లాడాలని ఆశిస్తున్నామన్నారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.

# వాడీవేడీగా అఖిలపక్ష సమావేశం

మొదటిపేజీ తరువాయి – ట్రంప్ చేసిన వ్యాఖ్యల గురించి వివరణ వంటి అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తినట్లు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. ఇండియా కూటమి లోక్?సభ ఎన్నికలకు మాత్రమేనని, ఆప్ సొంతంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

**'ఆ అంశాలపై పార్లమెంట్‌లో మోదీ ప్రకటన చెయ్యాలి'**

పహల్గాం ఉగ్రదాడి, బిహార్?లో ఎస్ఐఆర్, భారత్– పాక్ మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలు తదితర అంశాలను అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ లేవనెత్తిందని ఆ పార్టీ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. కాంగ్రెస్ లేవనెత్తిన కీలక అంశాలపై ప్రధాని మోదీ పార్లమెంటులో ప్రకటన ఇవ్వాలని కోరామన్నారు.

**'శాంతి భద్రతలను కాపాడడంలో బీజేపీ విఫలం'**

ఒడిశాలో శాంతిభద్రతలను కాపాడడంలో బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీజేడీ ఎంపీ సస్మిత్ పాత్రా వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలను పరిరక్షణలో ఒడిశా సర్కార్ నిస్సహాయంగా ఉండిపోయిందన్నారు. "ఒడిశాలో బీజేపీ సర్కార్ శాంతిభద్రతలను పూర్తిగా దెబ్బతీస్తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై నేరాలు రోజురోజుకూ పెరుగిపోతున్నాయి. బాలేశ్వర్ జిల్లాలో ఇటీవల విద్యార్థిని ఆత్మాహుతి చేసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కదిలించింది. బాధితురాలు బీజేపీని ఎంపీ, స్థానిక అధికారులను సంప్రదించింది. ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నత విద్యా మంత్రికి ట్వీట్ చేసింది. అందరూ ఆమెకు వెన్నుపోటు పొడిచారు. ఆమె ఒక స్టూడెంట్, ఏబీవీపీలో చురుకైన సభ్యురాలు. అలాగే పూరీ జిల్లాలో 15 ఏళ్ల బాలికకు దుండగులు నిప్పంటించారు. దాదాపు 20 రోజుల క్రితం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌ను ఐదుగురు కొట్టారు. ఈ ఘటనలను చూస్తే ఒడిశాలో బీజేపీ ఆరాచక, చట్టవిరుద్ధ పాలన నడుస్తుందో తెలుస్తుంది. పూరి రథయాత్ర సమయంలో జరిగిన తొక్కిసలాట, అనేక అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తుతాం" అని సస్మిత్ పాత్రా తెలిపారు.

**'అందుకే భారత్ కు ఏ దేశం మద్దతు లేదు'**

భారత విదేశాంగ విధానం విఫలమైందన్నారు ఎస్పీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్. అందుకే ఆపరేషన్ సిందూర్ విషయంలో భారత్‌కు ఏ దేశం మద్దతు ఇవ్వలేదని ఆరోపించారు. "నేను నాలుగు ముఖ్యమైన అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తాను. మొదటిది– పహల్గాం ఉగ్ర దాడి, నిఘా వైఫల్యం. రెండోది– ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్– పాక్ యుద్ధాన్ని తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. దానిపై వివరణ. మూడోది– భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా విఫలమైంది. మన స్నేహపూర్వక దేశాల సంఖ్య పెరిగి, శత్రు దేశాల సంఖ్య తగ్గినప్పుడు విదేశాంగ విధానం విజయవంతమవుతుంది. ఆపరేషన్ సిందూర్‌కు ప్రపంచంలో ఏ దేశం భారత్?కు మద్దతు ఇవ్వలేదు. 1965లో పాక్?తో యుద్ధం జరిగింది. కానీ ఏ ముస్లిం దేశం ఇండియాకు వ్యతిరేకంగా లేదు. 1971లో జరిగిన ఇండో–పాక్ యుద్ధం, కార్గిల్ వార్ సమయంలోనూ ఏ ముస్లిం దేశం భారత్?కు వ్యతిరేకంగా లేదు. కానీ ఇప్పుడు ఎవరూ మనతో లేరు. ఇప్పుడా పరిస్థితి లేదు. అన్నింటికంటే ప్రమాదకరమైన విషయం ఏమిటంటే ఇప్పుడు భారత్?లో ప్రజాస్వామ్యం పూర్తిగా అంతం కానుంది. బిహార్?లో ఎస్ఐఆర్ జరుగుతోంది. దీంతో బిహార్ లో కోట్లాది మంది ప్రజల ఓట్లను తొలగిస్తున్నారు.

# భారత్ మరో కీలక ఘనత... మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్

మొదటిపేజీ తరువాయి –
భారత్ మలేరియా నిర్మూలన దిశగా కీలక ముందడుగు వేసింది. భారత వైద్య పరిశోధన మండలి, భువనేశ్వర్‌లోని రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ–నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ సంయుక్తంగా 'అడ్‌ఫాల్సివాక్స్' అనే స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ వ్యాక్సిన్ ను మలేరియాకు కారణమయ్యే అత్యంత ప్రమాదకరమైన ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ పరాన్నజీవి యొక్క రెండు కీలక దశలను లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. ప్రీ–క్లినికల్ పరీక్షల్లో ఈ వ్యాక్సిన్ అద్భుతమైన ఫలితాలను చూపింది. ఇది ప్లాస్మోడియం ఒకే దశను లక్ష్యంగా చేసుకునే సాంప్రదాయ వ్యాక్సిన్‌లతో పోలిస్తే విస్తృత రక్షణను అందిస్తుందని, రోగనిరోధక వ్యవస్థ నుంచి మలేరియా పరాన్నజీవి తప్పించుకునే అవకాశం తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. దీర్ఘకాల రోగనిరోధక శక్తిని అందిస్తుందని, ఈ వ్యాక్సిన్ సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద 9 నెలలకు పైగా స్థిరంగా ఉంటుందని పరీక్షలు సూచిస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను లాక్టోకాకస్ లాక్టిస్ బ్యాక్టీరియా ఉపయోగించి తయారు చేశారు, ఇది వ్యక్తులను రక్షించడమే కాకుండా మలేరియా వ్యాప్తిని కూడా తగ్గిస్తుంది. ఐసీఎంఆర్ ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని పరిశ్రమలకు, తయారీదారులకు నాన్–ఎక్స్‌క్లూజివ్ ఒప్పందాల ద్వారా లైసెన్స్ చేయాలని యోచిస్తోంది. దీని ద్వారా విస్తృత ప్రజారోగ్య ప్రయోజనాలను సాధించడం లక్ష్యంగా ఉంది.'మేక్ ఇన్ ఇండియా' ఉద్దేశాన్ని నెరవేర్చే ఈ స్వదేశీ వ్యాక్సిన్, మలేరియా నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ పరిశోధన, అభివృద్ధి దశలో ఉంది మరియు ఇంకా వాణిజ్య లేదా క్లినికల్ ఉపయోగం కోసం అందుబాటులో లేదు

# మా రాష్ట్రం అందరినీ ఆహ్వానిస్తోంది

మొదటిపేజీ తరువాయి – నెట్టింట వైరల్‌గా మారింది. అందులో తెలుగు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తమిళం, కన్నడ, ఫ్రెంచ్, స్పానిష్, జపనీస్ వంటి వివిధ దేశాలలోని భాషలతో 'స్వాగతం' అని రాసి ఉంది. 'హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది' అని పోస్టర్ టైటిల్‌తో పాటు తెలంగాణ రైజింగ్ -2047 లోగో, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో పోస్టర్ విడుదల అయింది.పెట్టుబడులు, వ్యాపారం, జాబ్, చదువు, సెటిల్ అవ్వడానికి, ట్రావెల్ చేయడానికి హైదరాబాద్‌కి రావొచ్చని పోస్టర్‌లో అర్థమవుతుంది. అలాగే 'మీరు ఏ భాష మాట్లాడినా, ఏ దుస్తులు ధరించినా, ఎవరితో నివసిస్తున్నా, మీరు నమ్మే విశ్వాసం ఏదైనా.. కూడా హైదరాబాద్ మిమ్మల్ని స్వాగతిస్తోంది' అని పేర్కొన్నారు. ఈ పోస్టర్ వైరల్ అవ్వడంతో అంకిత్ కుమార్ అవస్థి అనే యూజర్ ఎక్స్ వేదికగా ఫొటోను షేర్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. భాష పేరుతో రాజకీయాలు నడుస్తున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ ఎంతో ఉత్తేజకరమైందని పేర్కొన్నారు.

**వరల్డ్ వైడ్‌గా స్వాగతం పలుకుతున్నాం :** లేబర్, ట్యాలెంట్ అనేది భాషపై ఆధారపడి ఉందని, ఆర్థిక అభివృద్ధే అవసరమని సీఎం రేవంత్ అర్థం చేసుకున్నారని ట్వీట్‌లో పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎక్స్ వేదికగా ఆ ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తూ ఆసక్తికర పోస్ట్ చేశారు. మొదట అంకిత్ కుమార్ అవస్థి యూజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, హైదరాబాద్ ఎల్లప్పుడూ దేశమే కాదు ప్రపంచంలోని ప్రతి ప్రాంతం నుంచి వచ్చిన ప్రజలందరినీ స్వాగతించడానికి సిద్ధంగా ఉందని సీఎం పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్‌పై నెటిజన్లు ప్రశంసించారు.

# రాహుల్ సిప్లిగంజ్ కు సీఎం రేవంత్ రూ. కోటి బహుమతి

మొదటిపేజీ తరువాయి – ప్రముఖ తెలుగు సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.కోటి ప్రోత్సాహం అందజేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం పాతబస్తీ బోనాల సందర్భంగా తాజాగా రూ.కోటి ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. రాహుల్ సిప్లిగంజ్ స్వయం కృషితో ఉన్నత స్థాయికి చేరుకున్నారని, యువతకు ఆదర్శమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.గద్దర్‌అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో : ఇటీవల హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ సిప్లిగంజ్‌కు సాయం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. 'హైదరాబాద్ పాతబస్తీ పిల్లోడు రాహుల్ సిప్లిగంజ్ అద్భుతంగా పాడి ఆస్కార్ అవార్డ్ పొందే వరకు వెళ్లాడు. అతడికి గద్దర్ పురస్కారం దక్కలేదని, ప్రతిభకు తగ్గట్లుగా అవార్డుగానీ, మరో ప్రోత్సాహకంగానీ ఇవ్వాలని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆర్థిక మంత్రి భట్టిగారిని కోరుతున్నాను' అని విజ్ఞప్తి చేశారు. దానికి భట్టి విక్రమార్క అక్కడే సానుకూలంగా స్పందించారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల సందర్భంగా రాహుల్?కు నజరానా ప్రకటించారు.రంగమార్తాండ సినిమాలోనూ నటుడిగా రాహుల్ :



నాటు నాటు, బొమ్మోలే ఉన్నదిరా పోరి, కాలేజ్ బుల్లోడా, రంగా రంగా రంగస్థలానా వంటి సినిమా పాటలు, 'ఓ నా రాహులా', బోనాలు, వినాయక చవితి తదితర ప్రైవేటు ఆల్బమ్స్‌తో రాహుల్ ఆడియన్స్‌ను అలరించారు. సీనియర్ దర్శకులు కృష్ణవంశీ డైరెక్షన్?లో వచ్చిన రంగమార్తాండ సినిమాతో నటుడిగానూ ఆకట్టుకున్నారు.కాలేజీ బుల్లోడాతో స్టార్ట్ : నాగచైతన్య హీరోగా నటించిన జోష్ సినిమాలో కాలేజీ బుల్లోడా పాటతో సినిమాల్లోనూ పాడటం మొదలుపెట్టాడు రాహుల్ సిప్లిగంజ్. జూనియర్ ఎన్టీఆర్ దమ్ములో వాస్తు బాగుందే, టైటిల్ సాంగ్, రాజమౌళి డైరెక్షన్‌లోని ఈగలో ఈగ ఈగ ఈగ, రామ్‌చరణ్ రచ్చలో సింగరేణి ఉంది బొగ్గే పండింది, రానా దగ్గుబాటి కృష్ణం వందే జగద్గురుమ్‌లో బళ్లారి బావ, షిర్డీ సాయిలో వస్తున్నా బాబా, నితిన్ నటించిన ఛల్ మోహన రంగాలో పెద్ద పులి, నా పేరు సూర్య ఇరగ ఇరగ, పడి పడి లేచే మనసులో ఉరికే చెలి చిలకా, మహేశ్ బాబు మహర్షిలో పాల పిట్టా, అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ఇస్మార్ట్ శంకర్‌లో బోనాలు, నటి ఐశ్వర్య రాజేశ్ కౌసల్యాకృష్ణమూర్తిలో రాకాసి గడుసు పిల్లా, త్రివిక్రమ్ దర్శకత్వంలోని అల వైకుంఠపురములోలో ఓమైగాడ్ డాడీ వంటి పాటలు ఉన్నత స్థానానికి వెళ్లేలా చేశాయి.నాటు నాటు : ఇక రాహుల్ సిప్లిగంజ్ జీవితంలో అతి ముఖ్యమైన, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ప్రజలను స్టెప్పులేసేటట్లు చేసింది ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటు నాటు సాంగే. తెలుగు చలన చిత్ర పరిశ్రమను ప్రపంచానికి తెలియజేసిన ఈ సినిమాలోని నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు దక్కిన విషయం తెలిసిందే. ఆ పాట అందరికీ చేరువవ్వడంలో రాహుల్? సిప్లిగంజ్? ముఖ్య పాత్ర పోషించారు.

# బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

## – బీజేపీలో భారీ చేరికలు..
## – బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్




**రాజన్న సిరిసిల్ల,జూలై 20 (తెలంగాణ సేన) :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సిరిసిల్లలో తన ప్రభావాన్ని చాటుకుంటూ ముందుకు సాగుతోంది. ఈరోజు ఉదయం 10:00 గంటలకు సిరిసిల్లలోని 35వ వార్డులో సూరం వినయ్ ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యువత, మహిళలు, మరియు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు.జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ.. సిరిసిల్లలో బీజేపీ ప్రస్థానం మొదలైందని, రానున్న రోజుల్లో 39 వార్డులలో బీజేపీ జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణంలో ప్రజల మన్ననలు పొందుతూ, ప్రతి వీధిలోకి ప్రవేశిస్తోంది. ఈరోజు 35వ వార్డులో జరిగిన జెండా ఆవిష్కరణ సభలో పాల్గొన్న యువత, మహిళలు, వృద్ధులు అందరూ బీజేపీ పట్ల ఉన్న నమ్మకాన్ని స్పష్టంగా వెల్లడించారు. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు %-% ప్రజల హృదయాల్లో మార్పును కొలిచే మొదటి అడుగు!" అని ఆయన అన్నారు.గత పదేళ్లగా టీఆర్ఎస్ పాలనలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, ప్రజల జీవితాల్లో నాటిన నిరాశలు ఇప్పుడు బీజేపీకి అవకాశంగా మారుతున్నాయని శ్రీకాంత్ గారు పేర్కొన్నారు. ప్రజలు మార్పు కోసం ఎదురు చూస్తున్నారని, అధికారంలో ఉండి ప్రజలకు అందుబాటులో లేని కేటీఆర్ (రామన్న) రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేటీఆర్ 2023 ఎన్నికల సందర్భంగా అంబేద్కర్ సాక్షిగా నడి చౌరస్తాలో 'వారానికి రెండు రోజులు సిరిసిల్లలోనే ఉంటా' అని హామీ ఇచ్చి, గెలిచిన తరువాత ఈ జిల్లాను పూర్తిగా మర్చిపోయారని ఆయన ఆరోపించారు. 18 నెలలు గడిచినా ప్రజలకు అందుబాటులో లేని కేటీఆర్ వైఫల్యాన్ని ఎత్తి చూపారు.సిరిసిల్లను ఇసుక మాఫియా శాసిస్తోందని, ఒకప్పుడు 200కే లభించే ఇసుక ఇప్పుడు 5000కి పెరిగిందని శ్రీకాంత్ గారు ఆవేదన వ్యక్తం చేశారు.మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక లాగడమే దీనికి కారణమని, బతుకమ్మ పండుగ, గంగమ్మ జాతర వంటి సంప్రదాయ వేడుకల్లో ప్రజలు ఇసుకలో కూర్చుని సేదతీరే పరిస్థితి లేదని ఆయన అన్నారు. పేద ప్రజలు డబుల్ బెడ్‌రూమ్ కోసం అప్పులు చేసి, బంగారు పుస్తెలు అమ్మి, టీఆర్ఎస్ నాయకులకు ఇచ్చారని, అయితే అధికారం పేరుతో టీఆర్ఎస్ నాయకులు అనుయాయులకు, అనర్హులకు ఇళ్లు కేటాయించడం ఘోరమైన తప్పిదమని విమర్శించారు.అధికారంలోకి వచ్చిన తరువాత బీజేపీ ఈ దుస్థితిని సరిదిద్దుతుందని ఆయన హామీ ఇచ్చారు.బీజేపీ పాలన అంటే పారదర్శకత, ప్రజలకు నేరుగా లభించే సేవలని అన్నారు. బీసీలకు న్యాయం జరగాలని, అందుకే అధికారంలోకి వచ్చిన తరువాత బీజేపీ రాష్ట్రానికి బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా ప్రకటించబోతోందని ఇది కేవలం హామీ కాదని %-% ఒక ఉద్యమమని ఆయన స్పష్టం చేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ వోటుతో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని శ్రీకాంత్ గారు పేర్కొన్నారు. సిరిసిల్లను అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న కేటీఆర్, డబ్బు, మద్యం పంచకుండానే ఎన్నికల్లో గెలవగలరా అని బీఆర్ఎస్ కు ఓపెన్ సవాల్ విసిరారు. ప్రజలు తమ మనస్సులో ఉన్నారనే నమ్మకంతో బీజేపీ ప్రతి వార్డులో పోటీ చేసి విజయాన్ని సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వర్షం వచ్చినప్పుడు సిరిసిల్ల పట్టణం మునిగిపోతుంటే, దాన్ని అభివృద్ధి అనలేమని, అది పాలన వైఫల్యమని ఆయన కేటీఆర్ పై మండిపడ్డారు.42 శాతం బీసీ రిజర్వేషన్లు అని ప్రస్తుత అధికార పార్టీ చెబుతూ, ముస్లింలకు 10% కేటాయించిందని శ్రీకాంత్ గుర్తు చేశారు. బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని, బీసీల 42 శాతం నుండి ముస్లింలను తొలగిస్తే, తమ మంత్రిగారు ప్రెస్ మీట్‌లో చెప్పినట్టుగా మోడీ ని ఒప్పించి రిజర్వేషన్ అమలయ్యేలా చేస్తామని అన్నారు. చివరగా, "ఇప్పటి నుండి ప్రతి కార్యక్రమం, ప్రతి వేదిక, ప్రతి గల్లీలో బీజేపీ జెండా ఎగరాలి. ప్రజల కోసం నిజాయితీతో పనిచేస్తూ పార్టీని గెలిపించాలి. ఇది కేవలం ఎన్నికల కోసం కాదు, ఇది భవిష్యత్తు తరాల కోసం!" అని శ్రీకాంత్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఆడెపు రవీందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రామ్ ప్రసాద్, జిల్లా కౌన్సిల్ నెంబర్ నాగుల శ్రీనివాస్, మరియు పలువురు పట్టణ, జిల్లా, రాష్ట్ర బీజేపీ నేతలు పాల్గొని, బీజేపీ విజయ పథానికి మద్దతుగా నిలిచారు.

# అర్హత కాదు..... రాజకీయాలే ముఖ్యం.....

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో
## ఇంటి పనులు ప్రారంభించగానే మొదటి దఫా బిల్లు విడుదల చేయాలి
## పిల్లాయిపల్లి గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలి
## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ




**భువనగిరి ప్రతినిధి , తెలంగాణ సేన న్యూస్, జూలై 20 :** రాజకీయాలను చూస్తూ, అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయడం లేదని,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ ఆరోపించారు. ఆదివారం భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో కంజర్ల అశోక్ ఆధ్వర్యంలో సిపిఎం సమావేశంలో మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. గృహ నిర్మాణం పనులు చేపట్టిన లబ్ధిదారులకు వెంటనే మొదటి దఫా డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆధారం , నిలువ నీడ లేని వాళ్ళు చాలామంది ఉన్నారని , పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని తెలిపారు. స్థలం మాత్రమే ఉండి ,ఇల్లు లేక ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు కాపురాలు చేస్తున్నవారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలి అన్నారు. పారదర్శకంగా పేదలకు ఇల్లు మంజూరు చేయాలని సూచించారు. బునాది తీయగానే వెంటనే మొదటి దఫా బిల్లు విడుదల చేయాలన్నారు. సొంత డబ్బులు పెట్టుకుని బునాది, బేస్మెంట్ నిర్మాణం చేసే పరిస్థితిలో చాలామంది పేదలు లేరని అన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వమే మెటీరియల్ అందజేయాలన్నారు. పిల్లాయపల్లి గ్రామంలో రోడ్లు మొత్తం దెబ్బతిని గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి అని సమస్య పరిష్కారానికి నెల రోజుల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు ఇస్తే నేటికీ సమస్య యధావిధిగా ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం సిజన్ కాబట్టి గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే పరిస్థితి ఉన్నదని సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు.సమావేశంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, శాఖ సభ్యులు పగిళ్ల మల్లారెడ్డి, కాగు నర్సింహ , బాత్కక బిక్షపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ పరివార్ అదినేత నూనవత్ భూపాల్ నాయాక్ అధ్వర్యంలో విలేకరుల ఆత్మీయ సమ్మేళనం



## విలేకరుల ఆత్మీయ సమ్మేళనం దేనికి సంకేతం?
## రైతు పండించిన పంట కు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలి
## ప్రతి విలేకరి కుటుంబానికి 10లక్షల రూ/ ఇన్సూరెన్స్ కట్టిస్తా
## కిషన్ పరివార్ అదినేత నూనవత్ భూపాల్ నాయాక్
## మహుబుబాబాద్ జిల్లా కురవి మండలం

**తెలంగాణ సేన జూలై 20 : మహుబుబాబాద్** జిల్లా కురవి మండలం సుదన్ పల్లి గ్రామంలో కిషన్ పరివార్ వ్యవసాయ క్షేత్రం లో అదినేత నూనవత్ భూపాల్ నాయాక్ అధ్వర్యంలో విలేకరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భూపాల్ నాయాక్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజాలను రైతుల్ని పట్టించుకోవడం లేదు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిడం లేదని రైతు పండించిన పంట కు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది విలేకరులను ప్రభుత్వాలు గుర్తించాలని వారు ప్రభుత్వాలకు ప్రజాలకు మద్య వారుదులని కిషన్ పరివార్ సంస్థ ఎప్పుడు రైతుల పక్షాన ఉంటుందని గంతలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన విషయం మికు తెలుసు అంటునే రాజాకియా సంకేతాలు ఇచ్చాడని విలేకరుల ఆత్మీయ సమ్మేళనం దేనికి సంకేతంమనీ? మిడియా మిత్రులందరికీ ప్రశ్నే గానే ఉంది/

# ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో మహిళా కాంగ్రెస్ గ్రామకమిటి నియామకం

## మండల అధ్యక్షురాలు గుంటోజు పావని



**ములుగు తెలంగాణ సేన :** మంత్రివర్యులు–సీతక్క ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు–పైడాకుల.అశోక్ మయు జిల్లా అధ్యక్షురాలు రేగ.కళ్యాణి సూచనల మేరకు నూతన కమిటీని నియమించిన మండల అధ్యక్షురాలు–గుంటోజు.పావని ఈ రోజు ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో నూతన మహిళా గ్రామకమిటిని నియమించిన మహిళా మండల అధ్యక్షురాలు–గుంటోజు.పావని గారు, వీరితోపాటు ములుగు పట్టణ మహిళ అధ్యక్షురాలు–పిట్టల.రాధిక,ములుగు పట్టణ కార్యదర్శి–అల్లూరి.సంధ్య గార్లు పాల్గొనగా అనంతరం నూతన కమిటీ సభ్యులందరికీ కండువాకప్పి శుభాకాంక్షలు తెలియచేశారు. అధ్యక్షురాలు–వంక.కాంతమ్మ ఉపాధ్యక్షురాలు–రౌతు.రమ ప్రధాన కార్యదర్శి–బుర్క.సరస్వతి కార్యదర్శి–దేవిరెడ్డి.జయలక్ష్మి కోశాధికారి–గణగం.రజిత అధికారప్రతినిధి–ఎడ్డే.వీరమ్మ సహాయకకార్యదర్శి–బొంతల.శ్రీలత లను నూతన కమిటీగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలువురు నాయకులు,కాంగ్రెస్ కుటుంబసభ్యులు,మహిళా సోదరీమణులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన :**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు 4,95,860 రూపాయల గల చెక్కులను కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య..ఈ కార్యక్రమంలో కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు (లావణ్య వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్.స్థానిక కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్. మల్లెల లక్ష్మణ్. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డి గూడ లో భారీ వర్షానికి కూలిన నాల ఫెన్సింగ్ వాల్.



**తెలంగాణ సేన న్యూస్/ జూబ్లీహిల్స్ కాంసెన్సీ:** సోమాజిగూడ డివిజన్ పరిధిలో అమీర్ పేట మెట్రో స్టేషన్ కింద నుండి BSNL ఆఫీస్ కి వెళ్ళే దారిలో ఉన్న నాల. నిన్న కురిసిన బారీ వర్షానికి.నాల ఫెన్సింగ్ వాల్ కూలిపోవడం తో వాహనదారులతో పాటు పాదచారులు ఆ దారిలో నడవాలంటే ఎంతో భయంతో బిక్కు బిక్కున నడుస్తున్న ప్రజలు,ఇప్పటి వరకు జిహెచ్ఎంసి అధికారులు ఏరియా కార్పొరేటర్ ఇప్పటి ఎవరు కూడా పట్టించుకోవడం లేదని స్థానిక %వీ×వీ% ఎల్లారెడ్డి గూడ బ్రాంచ్ అధ్యక్షుడు జాఫర్ మరియు సీనియర్ నాయకులు ఎర్ర నగేశ వాపోయారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం ఎర్ర నాగేష్, జాఫర్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.ద

# రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శోభారాణికి ఆహ్వాన పత్రిక అందజేత



**తెలంగాణసేన :** యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, వాసవి ఉపాసకులు, ఐ వి ఎఫ్, ఆధ్యాత్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆదివారం రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి ఆంజనేయ స్వామి మాట్లాడుతూ బండ్రు శోభారాణి జన్మదినం సందర్భంగా వారిని ప్రత్యేకంగా సన్మానించి యాదగిరి గుట్ట లడ్డు ప్రసాదం అందజేసి, కాచారంలో ఈ నెల 29న నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు పాల్గొనవలసిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు.

# హన్మాజీపేట నక్క వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.....




**వేములవాడ,జూలై 20 (తెలంగాణ సేన ప్రతినిధి అనీష్ ) :** దశాబ్ది కాలంగా అభివృద్ధికి నోచుకొని పనులను చేస్తూ వేములవాడను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట నక్క వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. బ్రిడ్జి ప్రారంభంతో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాలకు నేటితో మోక్షం లభించిందని తెలిపారు.

# స్వర్ణగిరీషుడికి ఘనంగా నిత్య కళ్యాణ మహోత్సవం



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేనా న్యూస్ జూలై 20 :** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి వేంకటేశ్వర స్వామికి ఘనంగా నిత్య కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆదివారం ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా భక్త జనులను కన్నుల పండగగా వీక్షించారు .మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్నిచేయించడం జరిగింది. నిత్యా ఆరాధన నిమిత్తం అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థము ను బంగారు బావి నుండి తీసుకువచ్చారు. అనంత నామ ధేయుడైన స్వామిని మని మయ శోభిత స్వర్ణా భరణాలతో పరిమళ భరిత పుష్పమాలల తో శోభాయమానం గా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.లక్ష్మి మంటపంలో లోక క్షేమాన్ని కాంక్షిస్తూ సుదర్శన నరసింహ ఇష్టి కార్యక్రమాన్ని జరిపించారు. జగదేక చక్రవర్తి పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వరుడి కి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణ భరిత వజ్రా భరణాలతో,సుగంధ భరిత పుష్పమాలల తో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు .స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణ లో భాగంగా సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్య అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆది మధ్యాంత రహితుడైన స్వర్ణగిరి వాసుడి ని మాడవీధుల లో శోభాయ మానంగా ఊరేగిస్తూ, భక్తుల గోవింద నామ స్మరణల తో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీ వారినీ దర్శించుకున్నారు.

# ఘనంగా ఆషాఢ మాసం బోనాల మహోత్సవం

## డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఆధ్వర్యంలో ఆషాఢ మాసం బోనాలు
## బోనాల మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి




**తెలంగాణసేన:** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఆధ్వర్యంలో ఆషాఢ మాసం బోనాలు శ్రీ ముత్యాలమ్మ, శ్రీ పోచమ్మ తల్లి అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో సమర్పించారు, ఆషాఢ మాసం బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,సిద్ధిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, ఆషాఢ మాసం బోనాలు సమర్పించే మహత్తర కార్యక్రమం వైభవంగా నిర్వహించడం అభిందనీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు బ్రాహ్మణపల్లి బిక్షపతి, ఉత్తునూరి సంపత్, బోనాల మహోత్సవ కమిటీ సభ్యులు దయాకర్,బిక్షపతి, సాయి ,శివమణి, సత్యానందం, ఖాసిం,వినోద్,వెంకటేశం,దినేష్, ప్రవీణ్,నరేష్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారుద.

# పిసిసి ఎఫ్ ఓ సువర్ణ మేడం కు మెమోరండం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు..



**కొత్తగూడ తెలంగాణ సేన.:** మండలంలోని" ఏజెన్సీ ప్రాంతంలో" ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వారు 30 పడకల గల నూతన ప్రభుత్వ హాస్పిటల్ మంజూరు కాగా హాస్పిటల్ కు కావలసిన భూమిని కేటాయించగలరని కోరుతూ.. పిసిసి ఎఫ్ ఓ సువర్ణ మేడమ్ కు మెమోరాండం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య..ఈ కార్యక్రమంలో కొత్తగూడ బ్లాక్ అద్యక్షులు సుంకరబోయిన మొగిలి. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి &, ఎక్స్ ఎంపీపీ కొత్తగూడ బానోత్ విజయ రూప్సింగ్. కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గజ్వేల్ సిఐ రవి కుమార్ ను కలిసిన ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన సీఐ రవికుమార్ ను ఆదివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి ఆధ్వర్యంలో సీఐ రవికుమార్ ను కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ డిజైన్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు నాయిని తిరుపతి, సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్,యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కృపానందం, కాంగ్రెస్ నాయకులు, నాగరాజు నేత, టిల్లు రెడ్డి,బాలయ్యగారి రాజు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేర్ల భాస్కర్ ,మల్లారెడ్డి, శ్రవణ్ పంతులు, నాయిని వెంకటేష్, కొండ రవి ,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 31న పని గంటల పెంపుకు వ్యతిరేకంగా కలెక్టరేట్ ముందు ధర్నాలు జయప్రదం చేయండి




**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన జూలై 20 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గంతో అదనంగా రెండు గంటల పని పెంపుకు వ్యతిరేకంగా జూలై 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా,అధ్యక్షుడు,కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళ కంటి సూర్యంలు అన్నారు. జిల్లా కేంద్రంలోని,అంబేద్కర్,విగ్రహం వద్ద రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని నేడు విడుదల,చేశారు. ఈ,సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను విడుదల చేస్తూ రాష్ట్రంలోని 60 లక్షల మంది కార్మికులను పారిశ్రామిక, పెట్టుబడిదారీ, వర్గం, దోచుకోవటానికి,ఎని,గంటలు పెంచారని అన్నారు. ఎనిమిది గంటల పని నుండి నేడు,10,గంటల,వరకు,ఎవరికి మేలు చేస్తుందని అన్నారు. ఎనిమిది,గంటల,పని,అమలు కావాలని దేశవ్యాప్తంగా ఎన్నో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయని,ఎంతోమంది,కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల అమలులో భాగంగా ప్రజా పరిపాలన అంటూనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గంపై భారాన్ని మోపటం తలలోని ద్వంద అవకాశవాద వైఖరిని తెలియజేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీసుల ముందు జరిగే ధర్నాలో భాగంగా జూలై 31న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కార్మిక ప్రదర్శన ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ధర్నాలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేయాలని వారు విజ్ఞప్తి,చేశారు. ఈ,కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కమ్మగాని సంపత్ పాడిన బీకు అరవపల్లి వెంకన్న శ్రీరామ్,పుల్లయ్య,బానోతు,రాములాల్ జోగరామయ్య, పూణెం, రవి,కుమార్, కందాల, యాకయ్య,చింతా, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## పీఎల్ఎఫ్‌లో వైటీపీఎస్ యూనిట్-1 టాప్




ప్రారంభానికి ముందే యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్-1 రికార్డులు సృష్టిస్తున్నది. 2025-26లో అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్(పీఎల్ఎఫ్)తో టాప్‌లో (77.56శాతం)నిలిచింది. ప్రారంభానికి ముందే యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్-1 రికార్డులు సృష్టిస్తున్నది. 2025-26లో అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్(పీఎల్ఎఫ్)తో టాప్‌లో (77.56శాతం)నిలిచింది. ఆ తర్వాత 75.90శాతం పీఎల్ఎఫ్‌తో కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్-2 రెండోస్థానంలో, 71.37 శాతం పీఎల్ఎఫ్‌తో బీటీపీఎస్-4 యూనిట్ మూడోస్థానం లో నిలిచాయి. విద్యుత్తు ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని పీఎల్ఎఫ్‌గా పిలుస్తారు. రాష్ట్రంలో మొత్తం 12 థర్మల్‌ప్లాంట్లు ఉండగా, ప్రస్తుతం 10 యూ నిట్లు నడుస్తున్నాయి. రెండు యూనిట్లు ఓవరాలింగ్(మరమ్మతులు)జరుగుతున్నాయి. వైటీపీఎస్‌లో మొత్తం 2 యూనిట్లుండగా.. ప్రస్తుతం 800 మెగావాట్ల యూనిట్-2 అందుబాటులోకి వచ్చింది. మరో 800 మెగావాట్ల సామర్థ్యం గల యూనిట్ -1లో ఈ నెల 12న కమిషనింగ్ ఆఫ్ డేట్(సీవోడీ)విజయవంతమైన విషయం తెలిపిందే. 72 గంటలపాటు నిరంతరాయంగా నిర్వహించిన ఈ సీవోడీలో 800 మెగావాట్లకు 814 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అయ్యింది. బాయిలర్ లైటప్, ట్రయల్స్, సీవోడీ వరకు యూనిట్-1 అత్యధిక పీఎల్ఎఫ్‌ను నమోదుచేసింది. ఆరోపణలు చేసినోళ్లే ప్రారంభం..ట్రయల్స్, సీవోడీ విజయవంతం కావడంతో వైటీపీఎస్ యూనిట్-1ను వారం, పదిరోజుల్లో ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. వైటీపీఎస్‌పై గతంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు కాంగ్రెస్ నేతలు పలు ఆరోపణలు చేశారు. ఇప్పుడు వారే ఈ ప్లాంట్లను ప్రారంభిస్తుండటం గమనార్హం.

## ఇక ఐటీఆర్-2 సిద్ధం




ఆన్‌లైన్‌లో ఆదాయ పన్ను రిటర్న్స్-2 (ఐటీఆర్-2) ఫారాన్ని దాఖలు చేసే సదుపాయాన్ని ఆదాయ పన్ను (ఐటీ) శాఖ కల్పించింది. ఆన్‌లైన్‌లో దాఖలుకు వీలు కల్పించిన ఐటీ శాఖ ఆన్‌లైన్‌లో ఆదాయ పన్ను రిటర్న్స్-2 (ఐటీఆర్-2) ఫారాన్ని దాఖలు చేసే సదుపాయాన్ని ఆదాయ పన్ను (ఐటీ) శాఖ కల్పించింది. పన్నుసహిత మూలధన లాభాల ఆదాయం కలిగిన వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్) ఇక 2024-25 ఆర్థిక సంవత్సరానికి (2025-26 మదింపు సంవత్సరం)గాను ఐటీఆర్-2 ఫారాన్ని తమ ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో సమర్పించవచ్చని శుక్రవారం ఎక్స్‌లో ఐటీ శాఖ తెలియజేసింది. గత నెల జూన్‌లో చిన్న, మధ్యశ్రేణి ట్యాక్స్‌పేయర్స్ కోసం సరళతరమైన ఐటీఆర్-1, 4 ఫారాలను ఆన్‌లైన్‌లో దాఖలు చేసే వీలును ఐటీ శాఖ కల్పించిన విషయం తెలిసిందే. కాగా, ఐటీఆర్ దాఖలుకున్న గడువును జూలై 31 నుంచి సెప్టెంబర్ 15 వరకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పొడిగించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఐటీఆర్-2 ఫారాన్ని ఐటీ శాఖ అందుబాటులోకి తేవడంతో ఐటీ రిటర్న్స్ ఫైలింగ్ మరింత ఊపందుకోవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి

## ఇండియా కూటమికి ఆప్ గుడ్‌బై




ప్రతిపక్ష ఇండియా కూటమికి ఆమ్‌ఆద్మీ పార్టీ అధికారికంగా గుడ్‌బై చెప్పింది. ఇక నుంచి తాము విపక్ష కూటమిలో భాగం కాదని ప్రకటించింది. కూటమిని నడిపించడంలో కాంగ్రెస్ పార్టీ పాత్రను ప్రశ్నించింది. పార్టీ నేత సంజయ్‌సింగ్ ప్రకటనప్రతిపక్ష ఇండియా కూటమికి ఆమ్‌ఆద్మీ పార్టీ అధికారికంగా గుడ్‌బై చెప్పింది. ఇక నుంచి తాము విపక్ష కూటమిలో భాగం కాదని ప్రకటించింది. కూటమిని నడిపించడంలో కాంగ్రెస్ పార్టీ పాత్రను ప్రశ్నించింది. ప్రస్తుతం దేశంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించడానికి ఇండియా కూటమి పార్టీలతో శనివారం సాయంత్రం ఆన్‌లైన్ సమావేశం జరగనున్న క్రమంలో ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ ప్రకటన చేశారు. 'ఇండియా కూటమి పొత్తు కేవలం లోక్‌సభ ఎన్నికల వరకే. మేము ఢిల్లీ, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేశాం. అదే మాదిరి బీహార్ ఎన్నికల్లోనూ పోటీకి దిగుతాం. ఉప ఎన్నికల్లోనూ మాది అదే వైఖరి. ఇక నుంచి ఇండియా కూటమిలో ఆప్ భాగం కాదు. ప్రజా సమస్యలను లోక్‌సభలో మా పార్టీ గట్టిగా ప్రస్తావిస్తుంది.' అని సంజయ్ సింగ్ స్పష్టం చేశారు. 'ఇండియా కూటమి నాయకత్వం అంటే పిల్లలాట కాదు. ఎన్నికల తర్వాత కూటమిని విస్తరించడానికి ఏమన్నా ప్రయత్నం చేశారా?' అని ప్రశ్నించారు.

# కాషాయ పార్టీలో రగులుతున్న అంతర్యుద్ధం.!!

### భవిష్యత్ రాజకీయాలపై ప్రభావం...



**నిర్మల్:జూలై 20:తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర రాజకీయాల్లో ఇటీవల కాలంలో సరికొత్త డ్రామాకు తెరతీసింది. పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మధ్య జరుగుతున్న బహిరంగ వాగ్వాదం పార్టీలో నెలకొన్న తీవ్రమైన అంతర్గత విభేదాలను బట్టబయలు చేసింది. "పొమ్మనలేక పొగబెట్టడం" అనే సామెతను గుర్తుచేసేలా సాగుతున్న ఈ పరిణామాలు, ఈటెల రాజేందర్ రాజకీయ భవిష్యత్తుపైనే కాకుండా, తెలంగాణలో బీజేపీ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. బండి సంజయ్ వంటి రాష్ట్ర అధ్యక్షుడి నుంచి ఒక సీనియర్ నాయకుడిపై బహిరంగంగా ఇంతటి ఘాటు వ్యాఖ్యలు రావడం సాధారణ విషయం కాదు. ఈ వ్యాఖ్యల వెనుక పార్టీలోని ఒక బలమైన వర్గం ఉందనేది రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్న వాదన. ఈటెల రాజేందర్‌ను పార్టీలో పక్కన పెట్టేందుకు జరుగుతున్న వ్యూహాత్మక ప్రయత్నాలలో భాగంగానే ఈ వ్యాఖ్యలు వచ్చాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలోకి కొత్తగా చేరిన నాయకులను అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని, బీజేపీ ప్రధాన లక్ష్యం ఇతర పార్టీల నుండి వచ్చిన బలమైన నాయకులను ఏదో రకంగా ఇబ్బందులకు గురిచేయడమేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ నాయకత్వం ఈ పరిణామాలను గమనిస్తూనే ఉందా, లేక వారి మద్దతుతోనే ఇదంతా జరుగుతోందా అనేది ఇంకా స్పష్టంగా తెలియకపోయినా, ఈ వివాదం పార్టీ అధిష్టానానికి ఒక చెడ్డ సంకేతాన్ని పంపుతోంది. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఈటెల రాజేందర్ ఘాటుగా స్పందించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనేది కీలక ప్రశ్న. ఇది కేవలం వ్యక్తిగత అహం దెబ్బతినడమేనా, లేక పార్టీలో తనకు జరుగుతున్న అవమానాలను, అణచివేతను బహిర్గతం చేయడమా అనేది చర్చనీయాంశం. పార్టీలో తన స్థానాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈటెల బలంగా భావిస్తున్నందున, వాటిని నిలువరించడానికి, తన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ఆయన ఈ పోరాటాన్ని ప్రారంభించారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఒకప్పుడు కేసీఆర్ క్యాబినెట్‌లో కీలక మంత్రిగా ఉన్న ఈటెల, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసమే బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. ఇప్పుడు అదే ఆత్మగౌరవం కోసం సొంత పార్టీలోనే పోరాడాల్సిన పరిస్థితి రావడం విధి వైచిత్రి. బీజేపీలో తన రాజకీయ ప్రస్థానానికి అడ్డుకట్ట వేసే ప్రయత్నాలను ఆయన సహించేది లేదని ఈ ప్రతిస్పందన తెలియజేస్తోంది.

బీజేపీలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఈటెల రాజేందర్ పార్టీ మారడం ఖాయమనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. బీజేపీలో కొనసాగితే తనకు తగిన ప్రాధాన్యత లభించదని, రాజకీయ భవిష్యత్తు ఉండదని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ఈటెల రాజేందర్ ముందు మూడు ప్రధాన మార్గాలున్నాయి. ఆయన తనకంటూ ఒక బలమైన ప్రజాదరణ, అనుచరగణం, ఆర్థిక వనరులను కలిగి ఉన్నారు కాబట్టి సొంతంగా పార్టీని స్థాపించి, తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించే అవకాశం ఉంది. అయితే, ఇది ఆర్థికంగా, రాజకీయంగా పెద్ద సవాల్ అవుతుంది. తెలంగాణలో చిన్న పార్టీలు నిలదొక్కుకోవడం కష్టం అనే వాస్తవం కూడా ఉంది. అయినప్పటికీ, ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగాలనే ఆకాంక్షతో ఆయన ఈ నిర్ణయం తీసుకోవచ్చు. అలాగే, తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం చాలా బలంగా ఉంది. ఈటెల గతంలో కాంగ్రెస్ నాయకులతో మంచి సంబంధాలను కొనసాగించారు. కాంగ్రెస్‌లో చేరితే ఆయనకు తగిన ప్రాధాన్యత, బహుశా మంత్రి పదవి కూడా లభించవచ్చని భావిస్తున్నారు. అధికార పార్టీలో చేరడం ద్వారా తన అనుచరులకు కూడా రాజకీయ భవిష్యత్తును కల్పించగలరు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీలోకి తిరిగి వెళ్తారా అనేది మరో ప్రశ్న. ఇది ప్రస్తుతానికి తక్కువ అవకాశంగా కనిపిస్తున్నా, రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. అయితే, కేసీఆర్‌తో తీవ్ర విభేదాల కారణంగానే ఆయన బీఆర్ఎస్ నుంచి బయటికి వచ్చారు కాబట్టి, తిరిగి అదే పార్టీలోకి వెళ్లే అవకాశాలు చాలా తక్కువ. ఒకవేళ కేసీఆర్ స్వయంగా ఆహ్వానించి, ఈటెలకు తగిన గౌరవం, స్థానం కల్పిస్తామంటే తప్ప ఈ అవకాశం కార్యరూపం దాల్చదు.

ఇప్పటికే తెలంగాణ బీజేపీలో వర్గ విభేదాలు తీవ్రంగా ఉన్నాయని బహిరంగ రహస్యం. గతంలో ఇతర పార్టీల నుంచి, ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బీజేపీలోకి వలస వచ్చిన నాయకులను ఏదో రకంగా ఇబ్బందులకు గురిచేయడమే బీజేపీలోని ఒక వర్గం లక్ష్యమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బీజేపీ తెలంగాణలో బలపడటానికి ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులు, ముఖ్యంగా ఈటెల రాజేందర్ వంటి బలమైన నేతలు ఎంతో కృషి చేశారు. అలాంటి వారిని ఇప్పుడు మూలన పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఇది పార్టీకి దీర్ఘకాలంలో తీవ్ర నష్టం చేకూరుస్తుందని, పార్టీ ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కొత్తగా వస్తున్న నాయకులకు భవిష్యత్తుపై సందేహాలు కలిగేలా చేసి, పార్టీ బలహీనపడటానికి ఇది దారితీస్తుంది.

మొత్తం మీద, ఈటెల రాజేందర్ విషయంలో బీజేపీ కేంద్ర నాయకత్వం ఎలా స్పందిస్తుంది, ఆయనకు షోకాజ్ నోటీసు ఇస్తుందా, లేదా అనేది వేచి చూడాలి. ఈ పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారే అవకాశం ఉంది. ఈటెల రాజేందర్ తీసుకునే నిర్ణయం, మరియు బీజేపీ అధిష్టానం వ్యవహరించే తీరు రాష్ట్ర రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపుతాయి. అంతర్గత కలహాలతో సతమతమవుతున్న బీజేపీ, తెలంగాణలో తమ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే, తమ నాయకుల మధ్య ఐక్యతను సాధించడం తక్షణ అవసరం. లేని పక్షంలో, ఈ అంతర్యుద్ధం పార్టీ పునాదులనే కదిలించే ప్రమాదం ఉంది.



**వెంక గారి భూమయ్య**
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# రోజూ ఒక కప్పు సోయాబీన్‌ను ఉడకబెట్టి తినండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఆరోగ్యకరమైన ఆహారాలు తినేందుకు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ సాయంత్రం అయిందంటే చాలా మంది జంక్ ఫుడ్ తినేందుకే ఆసక్తిని చూపిస్తుంటారు. కానీ సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో ఆరోగ్యకరమైన ఆహారాలనే తినాల్సి ఉంటుంది. దీంతో పోషకాలు, శక్తి లభించడంతోపాటు రోగాలను తగ్గించుకోవచ్చు. ఇక అలాంటి ఆరోగ్యవంతమైన ఆహారాల్లో సోయాబీన్ మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. సాధారణంగా వీటిని చాలా మంది తినరు. కానీ అవి అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటాయి. సోయాబీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. వీటిని రోజంతా నీటిలో నానబెట్టి సాయంత్రం ఉడికించి కాస్త పోపు వేసి గుడాల (గుగ్గిళ్ల) మాదిరిగా చేసుకుని తినవచ్చు. దీంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి.

పోషకాలు అధికం..

సోయాబీన్స్‌ను 100 గ్రాముల మోతాదులో ఉడకబెట్టి తింటే సుమారుగా 170 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 18 గ్రాములు, కొవ్వులు 9 గ్రాములు, పిండి పదార్థాలు 6 గ్రాములు, ఫైబర్ 6 గ్రాములు లభిస్తాయి. అలాగే విటమిన్లు కె, బి9, బి1, బి2, బి3, బి5, బి6, ఐరన్, మాంగనీస్, ఫాస్ఫరస్, కాపర్, మెగ్నిషియం, జింక్, పొటాషియం, సెలీనియం, క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటాయి. అందువల్ల పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు సోయాబీన్‌ను రోజూ తింటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరంలో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. సోయాబీన్స్‌లో వృక్ష సంబంధమైన ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక నాన్‌వెజ్ తినని వారు ప్రోటీన్ల కోసం వీటిని తినవచ్చు. దీంతో కండరాలకు శక్తి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

గుండె ఆరోగ్యానికి..

సోయాబీన్‌లో ఉండే ప్రోటీన్ల కారణంగా వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. రక్త నాళాలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి సోయాబీన్ ఎంతగానో మేలు చేస్తుంది. సోయాబీన్ గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఇందులో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక సోయాబీన్‌ను తింటే డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. వీటితో షుగర్ ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

ఎముకల దృఢత్వానికి..

సోయాబీన్‌లో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. దీంతో వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఎముకలు పెళుసుగా మారి సులభంగా విరగకుండా దృఢంగా ఉంటాయి. ఎముకలు గుల్లబారిపోవడం తగ్గుతుంది. 45 ఏళ్లు దాటిన మహిళలు మెనోపాజ్ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. కానీ సోయాబీన్‌ను తింటే వారి ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఆ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం బయట పడవచ్చు.

బరువు తగ్గేందుకు..

సోయాబీన్‌ను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారు రోజువారి ఆహారంలో సోయాబీన్‌ను చేర్చుకుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. సోయాబీన్‌లో ఐసోఫ్లేవోన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా సోయాబీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఆ అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లకు నెయ్యి విషంతో సమానమట..!



కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు మాత్రం నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆ అనారోగ్య సమస్యలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. భారతీయ వంటకాల్లో చాలావరకు నెయితో చేసేవే ఉంటాయి. స్వీట్స్ నుంచి టిఫిన్స్ వరకు ప్రతీది నెయ్యితో తినేవాళ్లు ఎక్కువగా ఉంటారు. నెయ్యితో ఆహారానికి అదనపు రుచి వస్తుంది. పప్పు, పచ్చడి, చపాతీ ఇలా ఏదైనా సరే నెయ్యి లేకుండా తినేందుకు చాలామంది ఇష్టపడరు. వాస్తవానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. కానీ కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు మాత్రం నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆ అనారోగ్య సమస్యలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..వాస్తవానికి నెయ్యిలో ఎన్నో పోషకాలుంటాయి. నెయ్యి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అందాన్ని కూడా పెంచుతుంది. అయితే గుండె, మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా వాడొద్దని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే నెయ్యిలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు. అదేవిధంగా జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా నెయ్యిని తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్యాస్, అజీర్ణం లాంటి సమస్యలతో బాధపడుతున్నవారు నెయ్యిని ఎక్కువగా తినకూడదని అంటున్నారు. జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా తింటే ఆ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయని హెచ్చరిస్తున్నారు. రక్తపోటు (బీపీ) సమస్యలు ఉన్నవాళ్లు కూడా నెయ్యిని దూరం పెట్టాలని నిపుణలు సలహా ఇస్తున్నారు. నెయ్యిలోని కొవ్వు ఆమ్లాలు రక్తపోటును పెంచుతాయని చెబుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం లాంటి సమస్యలు ఉన్నప్పుడు నెయ్యిని తినకపోవడమే మంచిదని అంటున్నారు. ఇక అధిక బరువు ఉన్నవాళ్లు, బరువు తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. నెయ్యి ఎక్కువగా తింటే మరింత బరువు పెరిగిపోతారని నిపుణులు అంటున్నారు. నెయ్యిలో కాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయని, అందువల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మధుమేహం సమస్య ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో ఉండే కొవ్వుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి షుగర్ పేషెంట్స్ నెయ్యికి దూరంగా ఉండాలని అంటున్నారు

## అత్యుత్తమ బ్యాంక్ ఎస్బీఐ




ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. ఈ ఏడాదికిగాను ప్రపంచంలోనే అత్యుత్తమ కన్స్యూమర్ బ్యాంక్‌గా నిలిచింది. గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఈ అవార్డును ప్రకటించినట్టు ఓ ప్రకటనలో శుక్రవారం ఎస్బీఐ తెలియజేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. ఈ ఏడాదికిగాను ప్రపంచంలోనే అత్యుత్తమ కన్స్యూమర్ బ్యాంక్‌గా నిలిచింది. గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఈ అవార్డును ప్రకటించినట్టు ఓ ప్రకటనలో శుక్రవారం ఎస్బీఐ తెలియజేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకర్లు, విశ్లేషకులు, కార్పొరేట్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్‌ల నుంచి అభిప్రాయాలను సేకరించి.. వాటిని సమగ్రంగా పరిశోధించి, విశ్లేషించిన తర్వాతే అవార్డుల కోసం ఎంపిక జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్బీఐ వివరించింది. కాగా, అమెరికాలోని వాషింగ్టన్ డీ.సీలో జరుగబోయే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్)/ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల్లో భాగంగా ప్రపంచ అత్యుత్తమ బ్యాంక్ పేరిట ఈ ఏడాది అక్టోబర్ 18న నిర్వహించే వార్షిక కార్యక్రమంలో ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టికి గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఈ అవార్డును బహూకరించనున్నది

**కస్టమర్ల అనుభవం ప్రధానం: శెట్టి**

'మా (ఎస్బీఐ) వృద్ధికి ఖాతాదారుల అనుభవమే ప్రధాన వ్యూహం' అని ఎస్బీఐ చైర్మన్ శెట్టి ఈ సందర్భంగా అన్నారు. ఎస్బీఐకి ఈ అవార్డు రావడంపట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. ఇందుకు కారణమైన కస్టమర్లకు, అంకితభావం కలిగిన ఉద్యోగులకు, ఇతర భాగస్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతర డిజిటల్ సేవలతోపాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోనూ అంతరాయం లేని బ్యాంకింగ్ కార్యకలాపాలకు పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని, ఖాతాదారులకు అత్యుత్తమ బ్యాంకింగ్ సేవల అనుభూతిని అందజేస్తున్నామన్న ఆయన.. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సర్వీసులనూ విస్తృతం చేస్తున్నట్టు వెల్లడించారు. 52 కోట్లకుపైగా కస్టమర్లకు సేవలందిస్తున్న ఎస్బీఐ నిబద్ధతకు ఈ ప్రపంచ స్థాయి గుర్తింపు నిదర్శనమని పేర్కొన్నారు. దేశ, విదేశాల్లో ఎక్కడ ఎస్బీఐ కార్యకలాపాలున్నా అక్కడ తమ ఖాతాదారులకు ప్రపంచ శ్రేణి బ్యాంకింగ్ సేవల్ని అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు